ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.10.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నౌకా నిర్మాణ రంగంలో కొత్త శిఖరాలను చేరేందుకు మరిన్ని చర్యలు చేబడుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. ప్రధానమంత్రి ఈరోజు నుంచి రెండు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటించి 11 వందల 40 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేస్తారు.

3. తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్ , జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో రెండు నుండి మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

4. ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ లో భాగంగా ఈరోజు నవీ ముంబైలో జరిగే రెండో సెమీఫైనల్లో భారత్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

**FUR REV PM-MARITIME WEEK**

ముంబైలో నిన్న జరిగిన ఇండియా మారిటైమ్ వీక్ 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మారిటైమ్ లీడర్స్ సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. గ్లోబల్ మారిటైమ్ సీఈఓ ఫోరమ్‌కు ఆయన అధ్యక్షత వహించారు. భారతదేశ సముద్ర , నౌకానిర్మాణ సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు 2.2 లక్షల కోట్ల రూపాయల విలువైన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ ... సముద్ర రంగం భారతదేశ వృద్ధిని ముందుకు

నడిపిస్తోందని, గత దశాబ్దంలో , ఈ రంగం గణనీయంగా రూపాంతరం చెందిందని , వాణిజ్యం, ఓడరేవు మౌలిక సదుపాయాలను పెంచుతుందని అన్నారు.

**S/B- PM EFFICIENT PORT**

ఈ సమావేశంలో షిప్పింగ్ రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు ప్రారంభించామని, ఈ రంగంలో లక్షల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాలు కుదిరాయని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారు. శతాబ్దాల నాటి షిప్పింగ్ చట్టాలను ప్రభుత్వం 21వ శతాబ్దానికి అనువైన ఆధునిక, భవిష్యత్ చట్టాలతో భర్తీ చేసిందని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి షిప్పింగ్ లా**

NSD

**MORN.PM- VISIT TO GUJARAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటిస్తారు. కెవాడియాలోని ఏక్తా నగర్‌లో 11 వందల 40 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. రాజ్‌పిప్లాలోని బిర్సా ముండా గిరిజన విశ్వవిద్యాలయం, వామన్ వృక్ష వాటిక , ఈ-బస్ ఛార్జింగ్ డిపో , 25 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తారు. మ్యూజియం ఆఫ్ రాయల్ కింగ్‌డమ్స్ ఆఫ్ ఇండియా , స్పోర్ట్స్ కాంప్లెక్స్ , శూల్పనేశ్వర్ ఘాట్ సమీపంలోని జెట్టీ డెవలప్‌మెంట్, స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద ట్రావెలేటర్స్ వంటి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. రేపు రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకల్లో పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పుష్పగుచ్ఛాలు అర్పిస్తారు. వేడుకల సందర్భంగా ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ , ఏక్తా దివాస్ పరేడ్‌లో పాల్గొంటారు. రాంపూర్ హౌండ్స్ , ముధోల్ హౌండ్స్ వంటి భారతీయ జాతి శునకాలతో కూడిన BSF కవాతు బృందం ఈ సంవత్సరం కవాతులో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

NSD

**PM-BIHAR RALLIES**

బీహార్‌లో జరిగే శాసనసభ ఎన్నికల ప్రచారం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు బీహార్‌లోని ముజఫర్‌పూర్ , చాప్రాలో ఎన్నికల ర్యాలీలను నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు ముజఫర్‌పూర్‌లో, మధ్యాహ్నం 12:45 గంటలకు చాప్రాలో ర్యాలీలను నిర్వహిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఉదయం 10 గంటలకు మీడియా సమావేశం నిర్వహిస్తారు.

NSD

**PREZ- RAFALE EXPERIENCE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హర్యానాలోని అంబాలా-కురుక్షేత్ర మీదుగా రాఫెల్ విమానంలో ప్రయాణించిన అనుభవాన్ని పంచుకున్నారు. ఇది తనకు మరపురాని ప్రయాణం అని రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. బ్రహ్మ సరోవర్ భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం , చారిత్రక ప్రయాణానికి చిహ్నంగా ఉం దని ప్రస్తావించా రు. దేశ రక్షణ సామర్థ్యాలపై తన విశ్వాసాన్ని మరింత పెరిగిందని ముర్ము అన్నారు.

NSD

**VP VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నిన్న తమిళనాడులోని మధురైలో ఉన్న ప్రసిద్ధ మీనచ్చి అమ్మన్ ఆలయాన్ని సందర్శించారు. మధురైలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ , పార్లమెంటు సభ్యురాలు కనిమొళిని కూడా కలిశారు. స్వాతంత్ర్య సమరయోధుడు పోసుంపోన్ ముత్తురామలింగర్ జయంతి సందర్భంగా ఈరోజు రామనాథపురం జిల్లాలోని పోసుంపోన్‌ను రాధాకృష్ణన్ సందర్శిస్తారు.

NSD

**MANDAVIYA-SARDAR LECTURE**

దేశ యువత , సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకుని , వికసిత్ భారత్ నిర్మాణానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో పటేల్ స్మారక ఉపన్యాసం-2025 లో ప్రసంగిస్తూ... పటేల్

ఈ దేశానికి ఒక వారసత్వం, ఒక సంస్థ అని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోది జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా , సర్దార్ పటేల్ ఆశయాన్ని పూర్తి చేశారని డాక్టర్ మాండవియ అన్నారు.

**బైట్- మన్సుఖ్ మాండవియ**

దేశ తొలి సమాచార, ప్రసార మంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఆకాశవాణి ప్రతి యేటా సర్దార్ పటేల్ స్మారక ఉపన్యాసాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం రేపు పటేల్ జయంతి సందర్భంగా రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ఆకాశవాణి లో ప్రసారం అవుతుంది.

NSD

**TELANGANA RAINS**

మొంథా తుఫాను ఆంధ్రప్రదేశ్ లో తీరాన్ని తాకిన తర్వాత తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురు స్తున్నాయి. వరంగల్ , హనుమకొండ, జనగాం, మహబూబాబాద్, కరీంనగర్, సిద్దిపేట, ఖమ్మంలలో నిన్న 20 సెం.మీ.లకు పైగా భారీ వర్షపాతం నమోదైంది. ఈ ఉదయం 5 గంటల వరకు హనుమకొండలోని భీమదేవరపాలెంలో అత్యధికంగా 422 మి.మీ. వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లో కూడా రోజంతా వర్షం కురుస్తోంది. వరంగల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల సహా 8 జిల్లాలకు వాతావరణ శాఖ భారీ నుండి అతి భారీ వర్షపాతం ఉంటుందని రెడ్ అలర్ట్ జారీ చేసింది. వరదలో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు, సహాయం అందించేందుకు NDRF, SDRF బృందాలను సిద్ధం చేసింది . మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ జంక్షన్ వద్ద వరదలు రావడంతో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ సహా అనేక రైళ్లు రద్దు చే శారు. మరి కొన్ని రైళ్లను దారి మళ్లించారు. భారీ వర్షాలతో నిండిన లో-లెవల్ వంతెనలు, కాజ్‌వేలపై వాహనాల రాకపోకలను నిలిపివేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

NSD

**EVE. IMD WEATHER**

మొంథా తుఫాను ఉత్తర-వాయువ్య దిశగా కదిలి , తీవ్ర వాయుగుండంగా బలహీనపడి , కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు బీహార్, సౌరాష్ట్ర, కచ్‌లలో అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ సంస్థ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్ , కోస్తా ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రెండు నుండి మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని ఆ శాఖ తెలిపింది . తూర్పు మధ్యప్రదేశ్ , తూర్పు ఉత్తరప్రదేశ్, గుజరాత్, విదర్భలలో ఇలాంటి పరిస్థితులు ఉంటాయని తెలిపింది. తెలంగాణ , గుజరాత్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్ , పశ్చిమ బెంగాల్ , కొంకణ్, గోవా, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లలో ఎల్లుండి వరకు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది.

NSD

**HARIVANSH- EU DELEGATION**

భారత్, యూరోపియన్ యూనియన్ రెండు అతిపెద్ద , అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలోని పార్లమెంట్‌లో యూరోపియన్ పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

NSD

**MAOISTS HAVE SURRENDERED**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో , 59 మంది మావోయిస్టులు నిన్న లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలకు ప్రభావితమై మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులపై 66 లక్షల రూపాయల రివార్డు ఉంది.

NSD

**NT WOMEN'S CRICKET**

ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ లో భాగంగా ఈరోజు నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే రెండోవ సెమీఫైనల్లో భారత్ , ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి ఆట ముగిసే వరకు ఇంగ్లీష్ , హిందీ రెండింటిలోనూ ఈ మ్యాచ్ ఆకాశవాణి ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తుంది. నిన్న గౌహతిలో జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్‌పై 125 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 319 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ 42.3 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌట్ అయింది.

NSD

**56TH IFFI-REGISTRATION OPEN**

56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా - IFFI 2025 వచ్చే నెల 20 నుండి 28 వరకు గోవాలోని పనాజీలో జరుగుతంది. ఈ ఫెస్టివల్ కోసం మీడియా వ్యక్తుల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారబించారు. గుర్తింపు పొందిన మీడియా నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ చిత్ర నిర్మాతలు, కళాకారులతో చలనచిత్ర ప్రదర్శనలు , ప్యానెల్ చర్చలు, నెట్ వర్కింగ్ సదస్సులు నిర్వహిస్తారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా 2025 నవంబర్ 18న గుర్తింపు పొందిన మీడియా వ్యక్తుల కోసం ప్రత్యేకంగా ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సును నిర్వహిస్తుంది.

NSD

**GAURAV EP-I 29.10.2025**

**FUR REV PM-MARITIME WEEK**

Prime Minister Narendra Modi addressed the Maritime Leaders Conclave and chaired the Global Maritime CEO Forum at India Maritime Week 2025 in Mumbai today. **On the occasion, the Prime Minister launched initiatives worth 2.2 lakh crore rupees in an effort to strengthen India's maritime and shipbuilding capabilities.**

Speaking on the occasion, Mr Modi said, Maritime sector is driving India's growth. He said, over the last decade, the sector has transformed significantly, boosting trade and port infrastructure. The Prime Minister further added that maritime sector is advancing with great speed and energy and this is the right time to work and expand in India's shipping sector. Noting that several projects related to the shipping sector have been

launched at the conclave, Prime Minister Modi highlighted that Memorandums of Understanding worth lakhs of crores of rupees have also been signed in the shipping sector. The Prime Minister remarked that the presence of participants from 85 countries at the event stands as a symbol of their common commitment.

Mr Modi said, India is accelerating efforts to reach new heights in shipbuilding. He said, the government has replaced over a century-old colonial shipping laws with modern and futuristic laws suited for the 21st century. The Prime Minister said, today, India's ports are now counted among most efficient in developing world. He said, in many aspects, they are performing even better than those in the developed world. Mr. Modi said the average vessel turnaround time has dropped from ninety-six hours to just forty-eight hours.

He further emphasized India’s growing strength in maritime human resources, stating that the number of Indian seafarers has increased from 1.25 lakh to over 3 lakh in the past decade. He stressed that today, India ranks among the top three countries globally in terms of seafarer numbers. Stating that the participation of 85 countries in India Maritime Week 2025 clearly demonstrates the world's confidence in India's maritime capabilities, the Prime Minister said, Indian ports have set a new record by handling the highest cargo ever this year.

Prime Minister Modi highlighted that amid global tensions, trade disruptions and shifting supply chains, India stands as a symbol of strategic autonomy, peace and inclusive growth. The Prime Minister emphasized that, when the global seas are rough, the world looks for a steady lighthouse. He added that India is well poised to play that role with strength and stability. Mr Modi highlighted the need for collective action to address climate change, supply chain disruptions, economic uncertainty, and maritime security. He called upon all participants to move together towards peace, progress, and prosperity, and to build a sustainable future.

Union Ministers, Sarbananda Sonowal, Shantanu Thakur and Kirti Vardhan Singh, Maharashtra Governor Acharya Devvrat and Chief Minister Devendra Fadnavis were present on the occasion.

**SWATI/PIB/C**

**PRARTHNA/NISHA/MUMBAI/MAIL/2022 HRS**

**MK MP-I 30.10.2025**

**MORN.PM- VISIT TO GUJARAT**

Prime Minister Narendra Modi will begin his two-day visit to Gujarat today.He will inaugurate and lay foundation stone of infrastructure and development projects worth over one thousand 140 crore rupees in Ekta Nagar, Kevadia today. The projects that will be inaugurated include, the Birsa Munda Tribal University in Rajpipla, Vaman Vriksha Vatika , E-Bus Charging Depot and 25 Electric Buses. Further, Mr Modi will lay the foundation stone of various projects including Museum of Royal Kingdoms of India, Sports Complex, Jetty Development near Shoolpaneshwar Ghat and Travelators at the Statue of Unity among others.

The Prime Minister will participate in the Rashtriya Ekta Diwas celebrations and offer floral tribute to Sardar Vallabhbhai Patel on his birth anniversary tomorrow. He will also take part in the Ekta Diwas pledge and Ekta Diwas Parade during the celebration. The key attraction of this year's parade include a BSF marching contingent comprising exclusively Indian breed dogs such as Rampur Hounds and Mudhol Hounds. Mr Modi will also interact with Officer Trainees of the 100th Foundation Course at the culmination of Aarambh 7.0.

**cb/SHIVANG/ANUPAM/ 0405HRS**

**JEETENDRA NP-I 29.10.2025**

**PM-BIHAR RALLIES**

Prime Minister Narendra Modi will hold election rallies in Bihar's Muzaffarpur and Chhapra tomorrow, in the run-up to the Assembly elections. In a social media post, Prime Minister Modi has announced that he will be holding rallies in Muzaffarpur at 11 AM and in Chhapra at 12:45 PM. Union Home Minister Amit Shah will also hold a press conference in Patna tomorrow. The press meet will take place at Hotel Maurya at 10 am.
ANI/0245HRS

**GAURAV EP-I 29.10.2025**

**PREZ- RAFALE EXPERIENCE**

President Droupadi Murmu today shared her experience while flying in a Rafale aircraft over Ambala-Kurukshetra in Haryana. In a social media post, the President said that it was an unforgettable experience for her. She highlighted that the ancient land and Brahm Sarovar are a symbol of India's

cultural diversity and historical journey. President Murmu said her faith in the country's military capability has become more firm.

**<><>ISHANI/DRISHTI/2045 HRS**

**MK :: JAIRAJ MP-I 30.10.2025**

**VP VISIT**

Vice President C.P. Radhakrishnan visited the famous Meenatchi amman temple at Madurai in Tamil Nadu yesterday. He also met State Chief Minister M.K. Stalin and Member of Parliament Kanimozhi at Madurai. Mr Radhakrishnan will be visiting Posumpon at Ramanathapuram district on the occasion of freedom fighter Posumpon Muthuramalingar Jayanti today.

**JOY/CHENNAI /MAIL/0512HRS**

**MK MP-I 30.10.2025**

**MANDAVIYA-SARDAR LECTURE**

Union Minister Dr Mansukh Mandaviya said that Sardar Vallabh Bhai Patel is a legacy, an idea, and an institution for this nation. He urged citizens of the country, especially youth, to take inspiration from his life to build a Viksit Bharat. He made these remarks while delivering the Sardar Patel Memorial Lecture-2025 at Akashvani Bhawan in New Delhi yesterday. Dr Mandaviya said that by removing Article 370 in Jammu and Kashmir, Prime Minister Narendra Modi is completing Sardar Patel's unfinished work.

**(S/B-MANSUKH MANDAVIYA)**

As a mark of respect to Sardar Vallabh Bhai Patel, who was India's first Information and Broadcasting Minister, Akashvani hosts the annual Sardar Patel Memorial lecture. The recording of this lecture will be broadcast at 9:30 PM on the entire network of Akashvani on the occasion of Sardar Patel's Birth Anniversary tomorrow.

**<><>cb/AMAN/0521HRS**

**MK :: JAIRAJ MP-I 30.10.2025**

**TELANGANA RAINS**

Heavy rains lashed several parts of Telangana following the landfall of severe cyclonic storm Montha in neighbouring Andhra Pradesh. Warangal, Hanumakonda, Jangaon, Mahabubabad, Karimnagar, Siddipet, and

Khammam received extremely heavy rainfall of above 20 cms in one day. Bheemadevarapale of Hanumakonda recorded the highest of 422 mms of rainfall till 5AM this morning has been among the worst affected, with Hyderabad also witnessing steady rain through the day.

The IMD has issued a red alert of very heavy to extremely heavy rainfall for 8 districts including Warangal, Yadadri Bhuvanagiri, Siddipet, Yadadri Bhuvanagiri, Rajanna Sircilla. Over a dozen districts have been issued flood alert today. The state has pressed NDRF and SDRF teams into action for rescue and relief of people stranded in waterlogged areas.

Several trains including the Konark Express, Golconda Express among others were cancelled, and several trains were diverted due to flooding at Dornakal Junction in Mahabubabad district.

Telangana Chief Minister Revanth Reddy directed the officials to stop vehicular traffic on low-level bridges and causeways which are flooded with heavy rains. Police and Revenue officials have been asked to set up barricades near the flooding bridges and monitor them.

M S LAKSHMI/HYDERABAD /MAIL/0628 HRS.

**GAURAV EP-I 29.10.2025**

**EVE. IMD WEATHER**

India Meteorological Department IMD has said that Cyclonic Storm Montha has weakened into a Deep Depression over Coastal Andhra Pradesh and adjoining Telangana. IMD said that the Cyclonic Storm over coastal Andhra Pradesh moved north-northwestwards during the past six hours, weakened into a Deep Depression and lay centered over coastal Andhra Pradesh and adjoining Telangana. IMD said, it is likely to move north-northwestwards across Andhra Pradesh and adjoining Telangana and south Chhattisgarh and weaken into a depression during next six hours. Meanwhile, the weather agency has issued an orange alert for extremely heavy rainfall over Bihar, Saurashtra and Kutch for tomorrow. According to the Met department, heavy to very heavy rainfall is expected over Chhattisgarh, Coastal Andhra Pradesh, Jharkhand, Telangana, West Bengal and Sikkim for two to three days. Similar conditions will prevail over East Madhya Pradesh, East Uttar Pradesh, Gujarat Region and Vidarbha. IMD has also forecast thunderstorms accompanied with lightning and gusty winds over Telangana, Gujarat, Arunachal Pradesh, Bihar, Chhattisgarh, East Rajasthan, Gangetic West Bengal, Konkan, Goa, Maharashtra, Odisha, Tamil

Nadu, Puducherry and Karaikal till 1st of the next month.
**<><>ISHANI/SUPARNA/2021 HRS**

**MK MP-I 30.10.2025**

**HARIVANSH- EU DELEGATION**

Deputy Chairman of Rajya Sabha, Harivansh said that India and the European Union are two of the largest and most vibrant democracies, open market economies, and pluralistic societies. He observed that the trajectory of India-European relations continues to be on the rise. He said this while interacting with a Parliamentary Delegation from the European Parliament's Committee on International Trade Affairs (INTA) at Parliament in New Delhi yesterday. The delegation was led by INTA Standing Rapporteur for India, Cristina Maestre. During the meeting, both sides expressed confidence that the India-EU FTA will be completed soon.

Expressing satisfaction that there has been good momentum in parliamentary exchanges, the Deputy Chairman recalled the visit of the All-Party Parliamentary Delegation to Brussels in June this year following the barbaric terror attack in Pahalgam. He emphasized that such regular parliamentary exchanges symbolize the strengthening of the India-EU partnership.

**<><>cb/RAHISUDDIEN/0444HRS**

**MAOISTS SURRENDERED**

In Chhattisgarh’s Bijapur district, fifty-nine Maoists have surrendered yesterday. These Maoists were influenced by the state government’s rehabilitation initiative “Poona Marghuem,” meaning “Revival through Rehabilitation. A total reward of sixty-six lakh rupees had been announced on these Maoists.

**JEETENDRA NP-II 29.10.2025**

**NT WOMEN'S CRICKET**

South Africa secured a place in the ICC Women’s ODI World Cup final after a commanding 125-run victory over England at the Barsapara Cricket Stadium in Guwahati tonight. Put in to bat first, South Africa posted an impressive 319 for 7 in their allotted 50 overs. In response, England were bowled out for 194 in 42.3 overs. Earlier, England had won the toss and

elected to field. India will face Australia in the second semifinal at Dr DY Patil Sports Academy in Navi Mumbai tomorrow. The match is scheduled to begin at 3:00 PM Indian Standard Time. Akashvani will broadcast live commentary of the encounter in both English and Hindi from 2:30 PM until the end of play.

**SWATI/NET/2158HRS**

**MK MP-I 30.10.2025**

**56TH IFFI-REGISTRATION OPEN**

With the 56th International Film Festival of India - IFFI 2025 scheduled to be held from 20th to 28th November 2025 at Panaji in Goa, registrations are now exclusively open for media persons. According to an official press release, accredited media professionals will have exclusive access to film screenings, panel discussions, master classes, and networking sessions with eminent filmmakers and artists from across the globe. Additionally, the Film and Television Institute of India will conduct a Film Appreciation Course on 18th November 2025, exclusively for accredited media persons. All interested media professionals can register as media delegate through the official portal: https://accreditation.pib.gov.in/eventregistration/login.aspx. Detailed eligibility criteria and documentation guidelines are available on the accreditation website. For any assistance or queries, journalists may contact the PIB IFFI Media Support Desk at iffi.mediadesk@pib.gov.in. The last date for registration is 5th of next month.

<><><>**cb/BHAVANA, NISHA, MUMBAI0427HRS**